క్లుప్తంగా

'ఆది'కి మంత్రి పదవి ఇవ్వండి


మీనాక్షి నటరాజన్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

వేములవాడ: రాష్ట్రంలోనే అతిపెద్ద సామాజిక వర్గం మున్నూరుకాపు బిడ్డ ఆది శ్రీనివాస్‌కు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ఆ సంఘం నాయకులు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌ను కోరారు. గాంధీభవన్‌లో ఆదివారం కలిసి ఈమేరకు వినతిపత్రం అందించారు. జిల్లా మున్నూరుకాపు ప్రధాన కార్యదర్శి పోంచెట్టి శంకర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కూరగాయల కొమురయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు కచ్చకాయల ఎల్లయ్య, చెలుకల తిరుపతి, పట్టణ అధ్యక్షుడు ఇప్పపూల అజయ్, పట్టణ ప్రధాన కార్యదర్శి బొందిల మహేశ్, కచ్చకాయల బాలరాజు, బోయినపల్లి మండల ప్రధాన కార్యదర్శి అమిరిశెట్టి భూమిరెడ్డి, సెస్ డైరెక్టర్ తోట రాజు తదితరులు ఉన్నారు.

మంత్రి తుమ్మలకు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



ఇల్లంతకుంట: రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మొదటిసారిగా కరీంనగర్ జిల్లాకు వస్తున్న నేపథ్యంలో మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, కాంగ్రెస్ మండల నాయకులు బెజ్జంకి క్రాసింగ్ వద్ద ఆయనకు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య, రేపాక కాంగ్రెస్ నాయకులు ఖాతా మల్లేశం తదితరులు ఉన్నారు.

బీసీలు హక్కుల కోసం పోరాడాలి



కోనరావుపేట: బీసీలు తమ హక్కులకోసం పోరాడాలని జాతీయ బీసీ యువజన యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దండు వినోద్, రాష్ట్ర నాయకుడు ప్రసన్న హరికృష్ణ అన్నారు. మండలకేంద్రంలో బీసీయువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని ఆది వారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీలు రాజకీయంగా ఎదగాలని కోరారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఎక్కల్‌దేవి జలేందర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అబ్బసాని సందీప్, సాయికుమార్, నాగండ్ల మధు, సుధగోని సాయికృష్ణ, బోయిని ప్రవీణ్, ఆంజనేయులు, రవి తదితరులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ కార్యవర్గం



వేములవాడఅర్బన్: వేములవాడ రూరల్ రాజన్న లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కొలిపాక నర్సయ్య, కార్యదర్శిగా ఈసంపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా సుమన్, క్యాషియర్‌గా తోట శేఖర్‌ను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కిషోర్, శంకర్, శ్రీధర్, శ్రీనివాస్, సంతోష్, తదితరులు ఉన్నారు.

రుద్రంగి: రుద్రంగి లయన్స్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఆదివాకం ఎన్నుకున్నారు. ప్రెసిడెంట్‌గా బండి యాదగిరి, సెక్రటరీగా కొమిరె శంకర్, కోశాధికారిగా మంచె రాజేశంలను ఎన్నుకున్నారు. సభ్యులు రాపల్లి శ్రీధర్, కంటి శంకర్, తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, గడప రఘుపతిరావు, తీగల శశిధర్ రావు, శంకర్, గోడికార్ హిరోజీ, మర్రిపల్లి అంతయ్య, భాగ్యలక్ష్మి, మహేష్, పడాల రాజేశం, తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాచర్లబొప్పాపూర్‌లో పలువురికి ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను ఆదివారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. ఇక్కడ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెత్తను తొలగించారు

సాక్షి స్పందన

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రంలోని మండల ప్రభుత్వ కార్యాలయాల సముదాయం ఆవరణలో పేరుకుపోయిన చెత్తను అధికారులు తొలగించారు. 'సాక్షి'లో 'ప్రభుత్వ సముదాయాల్లో పేరుకుపోయి చెత్త' అనే శీర్షికన కథనం ప్రచురితం కాగా మండల పరిషత్ అధికారులు స్పందించారు. ఎంపీడీవో సత్తయ్య పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి సూచించడంతో ఆదివారం చెత్తను తొలగించి ట్రాక్టర్‌లో డంపుయార్డుకు తరలించారు.

అనుమతులు లేని నిర్మాణాలు

- పలు గ్రామాల్లో రైస్‌మిల్లర్ల ఇష్టారాజ్యం
- పట్టించుకోని అధికారులు


మర్రిపల్లి శివారులో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న షెడ్డు

వేములవాడరూరల్: మండలంలోని మర్రిపల్లి గ్రామ శివారులో ఓ రైస్ మిల్లు యజమాని ఎలాంటి అనుమతులు లేకుండా షెడ్డు నిర్మాణం నిర్మిస్తున్నాడు. మండలంలో చాలామంది ఇటీవల రైస్ మిల్లులు నిర్మించుకోవడంలో నిబంధనలు పాటించడం లేదన్న ఆరోపణలున్నాయి. రైస్ మిల్ నిర్మాణం చేయాలంటే పలు శాఖల అనుమతులు తీసుకొని నిబంధనల మేరకు నిర్మాణాలు చేసుకోవాలి. కానీ కొందరు మిల్లర్లు డబ్బు, పలుకుబడితో ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేపడుతున్నట్లు ఆరో పణలున్నాయి. మర్రిపల్లి, హన్మాజీపేట, వేములవాడ ప్రాంతాల్లో మిల్లర్లు నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు చేపడుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. మర్రిపల్లిలో ఓ రైస్ మిల్ యజమాని నిర్మాణం చేపట్టి అక్కడున్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేశాడని ఆరోపణలు వచ్చాయి. దీనిపై ఇప్పటికే కలెక్టర్ విచారణ చేపడుతుండగా మళ్లీ అదే మిల్లు యజమాని ఎలాంటి అనుమతులు లేకుండా కొత్తగా షెడ్డునిర్మాణం చేపట్టారు. ఈ విషయంపై గ్రామస్తులు సంబంధిత పంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేయగా నాలుగు రోజుల క్రితం మిల్లు యజమానికి నోటీసులు జారీచేశారు.

ప్రత్యేకాధికారుల పాలన

గ్రామంలో ప్రజాప్రతినిధుల పాలన ముగిసి ఏడాదిన్నర గడిచినా ప్రభుత్వం ఇప్పటివరకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించింది. చాలా గ్రామాలకు ప్రత్యేకాధిరులను కేటాయించినా వారు గ్రామాల్లో పర్యటించిన దాఖలాలు లేవు. ఇక కార్యదర్శులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. చాలాగ్రామాల్లో నూతన గృహాల నిర్మాణం కోసం ద రఖాస్తులు చేసుకుంటే అనుమతులు ఇవ్వడంలో కా ర్యదర్శులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు న్నాయి. కొన్నేళ్లుగా నివాసమున్న స్థలంలోనే నూత న నిర్మాణాలకు దరఖాస్తులు చేసుకుంటే కార్యదర్శులు నిరాకరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అదే గ్రామంలో బడా నాయకులు మిల్లులు, ఇతర నివాసాలు నిర్మాణం చేపడితే వారికి అనుమతులు ఇస్తున్నారని, పేదలకు అనుమతులు ఇవ్వడంలో పట్టించుకోవడం లేదని పలువురు వాపోతున్నారు.

పదవి లేకున్నా..

కొన్ని గ్రామాల్లో నేటికీ మాజీ ప్రజాప్రతినిధులే పెత్తనం చెలాయిస్తున్నారు. పదవికాలం ముగిసినా గ్రామాల్లో నేటికి వారి పెత్తనమే కొనసాగుతోంది. కొందరు మాజీ ప్రజాప్రతినిధులకు చెప్పకుండా పనులు చేసుకుంటే ఇప్పటికీ వారు అడ్డుపడుతున్నారని కొందరు ఆరోపిస్తున్నారు.

నోటీసులు ఇచ్చాం

మర్రిపల్లి శివారులో రైస్‌మిల్లు యజమాని నిర్మించుకుంటున్న షెడ్డుకు ఎలాంటి అనుమతులు లేవు. దీనిపై వారికి నోటీసులు ఇచ్చాం. అయినా స్పందించడం లేదు. రెండు రోజుల్లో షెడ్డును తొలగిస్తాం.

– వినోద్, పంచాయతీ కార్యదర్శి, మర్రిపల్లి

రైతులను ఆదుకునేందుకే రైతు భరోసా


ముస్తాబాద్ : నామాపూర్‌లో సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు, రైతులు


ఎల్లారెడ్డిపేట : రాజన్నపేటలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ముస్తాబాద్: రైతులను ఆదుకునేందుకే ప్రభుత్వం రైతు భరోసాను ప్రవేశపెట్టి పెట్టుబడి సాయం అందిస్తోందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని నామాపూర్‌లో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి నాయకులు, రైతులు ఆదివారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బాల్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు రూ.2లక్షల రుణమాఫీ చేసి, ఉచిత విద్యుత్ అందించిన ప్రభుత్వం కాంగ్రెస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ఏఎంసీ చైర్‌పర్సన్ తలారి రాణి, వైస్‌చైర్మన్ వెల్ముల రాంరెడ్డి, గన్నె భానురెడ్డి, గజ్జెల రాజు, గుండెల్లి శ్రీను, కొంరయ్య, అనిత, నవీన్‌గౌడ్, మహేందర్, దశరథం, రామచంద్రారెడ్డి, శివ, వంశీ, ఆకాశ్, బాలయ్య, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాజన్నపేటలో రైతు భరోసా విడుదలపై సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి ఆదివారం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య మాట్లాడుతూ..ఇప్పటికే రైతుల ఖాతాల్లో రైతు భరోసా కింద నిధులు జమైనట్లు తెలిపారు. ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, నాయకులు కల్లూరి బాపురెడ్డి, సాహెబ్, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, రాజేందర్, బాలయ్య, తిరుపతిరెడ్డి, బాల్‌రెడ్డి, బుచ్చాగౌడ్ శంకర్, నర్సింలు, సురేందర్, రైతులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం


సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

రుద్రంగి: మండలకేంద్రంలోని హనుమాన్ ఆలయం నుంచి ఇందిరా చౌక్ వరకు ఏర్పాటు చేసే సీసీరోడ్డు నిర్మాణానికి ఏఎంసీ చైర్మన్ చెలుకల తిరుపతి, కాంగ్రెస్ నాయకులు ఆదివారం భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు పల్లి గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

వైద్యుడికి సన్మానం


సన్మానిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: ఇటీవల ఓ టీవీ చానల్ ద్వారా అవార్డు అందుకున్న ఎల్లారెడ్డిపేట అశ్విని హాస్పిటల్ వ్యవస్థాపకులు డాక్టర్ సత్యనారాయణస్వామిని సింగిల్‌విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి ఆదివారం సన్మానించారు. సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, మానేరు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు చింతోజి భాస్కర్, ఎనగందుల నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి


వేములవాడ రూరల్ : పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎస్సై, గ్రామస్తులు


రుద్రంగి : మండలకేంద్రంలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై మోతీరాం నాయక్

వేములవాడరూరల్: మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ సహకరించాలని వేములవాడ రూరల్ ఎస్సై అంజయ్య అన్నారు. అక్రమ రవాణా అవగాహన వారోత్సవాల్లో భాగంగా వేములవాడ రూరల్ మండలంలోని హన్మాజీపేటలో ఎస్సై అంజయ్య ఆధ్వర్యంలో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనకు గురించి ప్రతిఒక్కరూ సహకరించాలన్నారు. గంజాయి రవాణా చేసినా, తాగినా చర్యలు తప్పవన్నారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు.

రుద్రంగిలో..

రుద్రంగి: మాదకద్రవ్యాలు(డ్రగ్స్)వంటి చెడు వ్యసనాలకు ప్రజలు దూరంగా ఉండాలని రుద్రంగి ఎస్సై మోతీరాం నాయక్ పేర్కొన్నారు. చెడు వ్యసనాల వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ రుద్రంగిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసై జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. ఇకడ పోలీస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

ఐదుగురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు



ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంతోపాటు రాచర్లగొలపల్లిలో ఆదివారం పోలీసులు వాహన తనిఖీ నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడుపుతున్న ఐదుగురిపై కేసులు నమోదు చేశారు. అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను రెవెన్యూ అధికారులు పట్టుకున్నారు. ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ.. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు. అతివేగం ప్రమాదకరమని, ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపాలన్నారు. అనుమతులు లేకుండా ఇసుక తరలించే వాహనాలు సీజ్ చేసి అక్రమంగా తరలింపునకు పాల్పడుతున్న వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

ఇల్లంతకుంట: మండలంలోని పెద్ద లింగాపూర్‌లో ఆదివారం ఎస్సై సిరిసిల్ల శేఖర్ డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఐదుగురు మద్యంతాగి వాహనాలు నడుపుతుండగా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మద్యంతాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని ఎస్సై పేర్కొన్నారు.

ముగిసిన శ్రీ మద్భాగవత సప్తాహం



సిరిసిల్లకల్చరల్: జగద్గురువు శ్రీకృష్ణుడి లీలా విన్యాసాలను వివరించే శ్రీ మద్భాగవత సప్తాహం ఆదివారం ముగిసింది. పట్టణ శివారులోని కల్యాణలక్ష్మి గార్డెన్‌లో దుర్గాభవానీ సేవాసమితి సారథ్యంలో వారం రోజులు నిర్వహించిన సప్తాహ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ ఫణతుల మేఘరాజశర్మ ప్రవచనాలు ఆకట్టుకున్నాయి. చివరిరోజు శ్రీరుక్మిణీ, కృష్ణుల కల్యాణ వేడుకలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. సమితి నిర్వాహకులు బచ్చు మోహన్ లలిత, పబ్బ పావనీ, నాగరాజు, కాసనగొట్లు వసంత గౌరయ్య, బాసెట్టి సురేఖ, గాలయ్య, బందం నాగలక్ష్మి, వెంకటేశం, గంగిశెట్టి లావణ్య ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సంతలో సౌకర్యాలు కరువు



వీర్నపల్లి: మండలకేంద్రంలో ప్రతి ఆదివారం నిర్వహించే సంతకు ఇతర మండలాల నుంచి వ్యాపారులు, కొనుగోలుదారులు అధిక సంఖ్యలో వస్తుంటారు. కానీ తాగునీటి సమస్య, మూత్రశాలలు నిర్మించకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. సంత నిర్వాహకులు మాత్రం వ్యాపారుల నుంచి రూ.30 నుంచి రూ.50 వరకు వసూలు చేస్తున్నారు. కానీ సౌకర్యాలు మాత్రం కల్పించకపోవడంతో మహిళలు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు టెండర్ వేసి మూత్రశాలలు, తాగునీటి సౌకర్యం కల్పించాలని మండలవాసులు కోరుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

తంగళ్లపల్లి: గుర్తు తెలియని కారు ఢీకొని ముగ్గురు గాయపడ్డ సంఘటన మండలంలోని పద్మనగర్ గ్రామంలో ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... సిద్దిపేట వైపు వెళ్తున్న గుర్తు తెలియని కారు నేరెళ్లకు వెళ్తున్న బైక్‌ను, మండెపల్లికి కాలినడకన వెళ్తున్న వృద్ధుడిని ఢీకొట్టి ఆపకుండా వెళ్లిపోయింది. ప్రమాదంలో వృద్ధుడు పర్శరాములు, ద్విచక్రవాహనంపై వెళ్తున్న మేరి కృష్ణ, గొల్లవేని అనిల్ గాయపడ్డారు. క్షతగాత్రులను 108 వాహనంలో సిరిసిల్ల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



ముస్తాబాద్: ముస్తాబాద్–కామారెడ్డి ప్రధాన రహదారిపై ముస్తాబాద్ శివారులో బుగ్గవాగుపై లోలెవెల్ వంతెన ప్రమాదకరంగా మారింది. వాహనాల రద్దీ దృష్ట్యా వంతెన శివారులో గతంలో ప్రమాదాలబారిన పడి పలువురు మృతిచెందారు. ఆర్‌అండ్‌బీ అధికారులు బుగ్గవాగుపై హైలెవెల్ వంతెన నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి :
నిఖిల్, ఏఈఈ, ఆర్‌అండ్‌బీ, సెల్ : 8106263804

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626


ఇల్లంతకుంట : సోమారంపేటలో నెత్తిన బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు

ఘనంగా పోచమ్మ బోనాలు


బోయినపల్లి : మర్లపేటలో ..

బోయినపల్లి/ఇల్లంతకుంట: బోయినపల్లి మండలం మర్లపేటలో ఆదివారం పోచమ్మ బోనాలను వైభవంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య మహిళలు నెత్తిన బోనాలతో పోచమ్మ ఆలయానికి తరలివెళ్లారు. అనంతరం అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. పిల్లా పాపలు చల్లంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు పండాలని మొక్కులు మొక్కుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఇల్లంతకుంట మండలంలోని సోమారంపేటలో పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. డప్పు చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా ఆలయానికి తరలివెళ్లారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

ఎల్లారెడ్డిపేట: మండలకేంద్రానికి చెందిన మాజీ సమితి అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్ దివంగత నేవూరి వెంకట్‌రెడ్డి (బాపు) విగ్రహ ఏర్పాటుకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, మాజీ జెడ్పీటీసీ వద్నాల నర్సయ్య ఆదివారం స్థలాన్ని పరిశీలించారు. వెంకట్‌రెడ్డి జ్ఞాపకార్థం పాత బస్టాండ్‌లో విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు నాయకులు, గ్రామస్తులు ముందుకొచ్చారు. ఇక్కడ నాయకులు వెంకట్‌రెడ్డి, నంది కిషన్, గుండాడి వెంకట్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

76 వేల మొక్కలు లక్ష్యం


మండలకేంద్రంలోని నర్సరీలో సిద్ధంగా ఉన్న మొక్కలు

- మండలంలో 33 గ్రామ పంచాయతీలు
- నర్సరీల్లో పెరుగుతున్న మొక్కలు
- అన్ని గ్రామాల్లో నాటేందుకు సిద్ధం

ఇల్లంతకుంట: వన మహోత్సవంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో నర్సరీల్లో మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. మండలంలోని 33 గ్రామ పంచాయతీల్లోని నర్సరీల్లో మొక్కలు పెంచుతున్నారు. అయితే ఈ ఏడాది మొత్తం 76వేల మొక్కలు నాటడమే లక్ష్యంగా నిర్ణయించారు. నర్సరీల్లో మొక్కలు ఎండిపోకుండా రోజు నీరందిస్తున్నారు. అయితే వర్షాలు మొదలైతే ప్రభుత్వ భూములు, రోడ్ల కిరువైపులా మొక్కలు నాటనున్నారు. ప్రతి గ్రామంలో ఇంటింటికీ పండ్లు, ఇతర మొక్కలు అందించనున్నారు. హార్టికల్చర్ కింద మండలంలో 30 ఎకరాల వరకు మామిడి, నిమ్మ, దానిమ్మ, డ్రాగన్, తదితర పండ్ల మొక్కలు పెంపకం కోసం రైతులకు అందించనున్నారు.

వర్షాలు పడితే నాటుతాం



వన మహోత్సవంలో భాగంగా మండలవ్యాప్తంగా 76 వేల మొక్కలు నాటడమే లక్ష్యం. గతేడాది మండలంలోని నర్సరీల్లో 70 వేల వరకు మిగిలాయి. అవసరం కంటే ఎక్కువగా మొక్కలు అందుబాటులో ఉన్నాయి. వర్షాలు పడగానే గుంతలు తవ్వించి మొక్కలు నాటిస్తాం.

– శశికళ, ఎంపీడీవో, ఇల్లంతకుంట

భూమిపూజ

వేములవాడరూరల్: వేములవాడ పట్టణంలోని 3వ వార్డులో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదివారం పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కాలనీలో సమస్యలు తెలుసుకున్నారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ అన్వేష్, ఏఎంసీ చైర్మన్ నాయకులు ఉన్నారు.